# చుక్క

- డా. వాసా ప్రభావతి

ఆరోజు జనరల్ కంపార్టుమెంటు మరింత రద్దీగా ఉంది. చంకలో చంటి పిల్ల గుక్కపట్టి ఏడుస్తుంటే, చుక్క బలవంతంగా రైలెక్కి జనాన్ని తోసుకుని ఒక చోట కూర్చోగలిగింది. రైలు ఎక్కుతుంటే ఆమె నెత్తిమీద మూట అందుకున్న వారెవరో తిరిగి ఆమూట తెచ్చి ఆమె పక్కనే పడేసారు. ఎవరో వెంటపడి తరుముతున్నట్టు ఆమె గుండె అంతసేపు వేగంగా కొట్టుకుంటూనే ఉంది. రైలు కదిలి స్టేషన్ దాటగానే ఆమె గుండె కుదుట పడింది.

"జర కూసంత నీరైనా తాగిపించవే? సన్నపానం గుటుక్కుమంటదే?'' చంటిపిల్ల ఏడుపు వినలేక చుక్క పిన్నత్త హెచ్చరించింది.

"అట్టగే'' అంటు చుక్క పక్కనే ఉన్న గోనెమూట విప్పి సగము విరిగిన ఓ పింగాణీ కప్పు తీసింది. తాగిద్దామంటే నీళ్ళులేవు. చుక్క మనస్సు చివుక్కుమంది. పిల్ల ఏడుపుతో గుండె గుభిల్లుమంటోంది. ఏం చెయ్యలేని అయోమయంలో అందరి వైపు జాలిగా చూసింది. సీటు మీద కూర్చున్న ఒకామె చుక్కమ్మ బాధ అర్థం చేసుకుంది. పైగా ఆ చంటిపిల్ల ఏడుపునకుగల కారణం కూడా గ్రహించింది.

"కాసిని నీళ్ళు పట్టమ్మా!'' అంటు పక్కనే ఉన్న నీళ్ళ సీసా అందించింది. పెద్ద నిధి దొరికినంత సంబరపడింది చుక్క.

ఎవరేనా లాగేసుకుంటారన్నంత కంగారుగా ఆవిడ చేతిలోని సీసా అందుకుని నీళ్ళు కప్పులోకి వంపింది. రైలు వేగానికి నీళ్ళు కప్పులోకంటే అటు, ఇటు నీళ్ళు తుళ్ళుతున్నాయి. పైగా కంగారువల్ల చెయ్యి కూడా వణుకుతోంది. దానిమూలంగా నీళ్ళు కప్పులో పడటమేలేదు. అయినా కప్పులో పడిన గుక్కెడు నీళ్ళు ఏడుస్తున్న పిల్ల నోటికందించింది. ఆ పిల్ల నీరు తాగలేదు సరికదా చేత్తో కప్పు తోసేసింది. ఆ గుక్కెడు నీళ్ళు నేలపాలయ్యాయి. ఏడ్చి ఏడ్చి పిల్లగొంతు బొంగురుపోతోంది. ఎవరో బిస్కట్టు పెట్టమని ఓ రెండు బిస్కట్లు అందించారు. ఆ పిల్ల వాటినీ తోసేసింది.

"తల్లివికాయే? ఆ మాత్రం తెల్వదాయే? పాలు నోట్లో పెట్టయే? అదే ఏడుపు సాలిత్తదీ.'' ఓ పెద్దామె సలహాయిచ్చింది.

పాలు ఎప్పుడో ఎండిపోయినాయి? సంటిది తాగుతుంటనే తల్లిదగ్గర పాలుంటవి? ఈరికెలా సెప్పేది పాలులేవని?

చుక్క మనసులోనే మథనపడింది. అయినా పమిటకొంగు భుజాలమీదికి కప్పుకుని చనుకట్టు ఆ పిల్ల నోటికందించాలని ప్రయత్నించింది. ఆ పిల్ల చేత్తో అదీ తోసేసింది. తల పమిటిచాటుకు వెళ్ళనేలేదు. తలవెనుకకు వాల్చి ఆ పిల్ల మరింత గట్టిగా ఏడవడం మొదలుపెట్టింది.

"ఎక్కడనుంచైనా ఎత్తుకొచ్చిన బాపతా? అసలు నీ కూతురేనా? నిజం చెప్పు?'' అప్పుడే అక్కడకు వచ్చిన టికెట్టు కలక్టరు అనుమానంతో బెదిరించి అడిగాడు.

"అసొంటిదాన్ని కాదు బాబూ? నా బిడ్డనే. నా పిన్నత్తనడుగు బాబూ?'' అంటూనే ఆ పిల్లను మరింత గట్టిగా పట్టుకుంది. ఆ పిల్లను ఎవరైనా లాక్కుపోతారేమోనన్న భయం ఆమె చూపుల్లో కదలాడుతోంది.

"ఏందయ్యా! అది ఆ బిడ్డ ఆమె బిడ్డనేనయ్యా. ఆమె అసుంటిది కాదయ్యా?'' అంది ఆ పిన్నత్త.

"ఆగానేమిటి? మీరు పిల్లలకు అటువంటి గౌనులే వేస్తారా?'' తిరిగి టికెట్టు కలక్టరు ప్రశ్నించాడు.

"ఓ అమ్మ యింట్లో పనిసేత్తే యీ అంగి ఇచ్చింది. నీకాలి మొక్కుతా బాబూ?'' అంది చుక్క దీనంగా.

"అవునయ్యా!'' అంటు పిన్నత్త వంతపలికింది.

అంతలో చంటిపిల్ల ఏడుపు ఆగిపోయింది. కళ్ళు తేలేసింది. కాళ్ళు, చేతులు వేలాడేసింది. ఒళ్ళో ప్రాణంలేని బొమ్మలా ఉన్న ఆ పిల్లను చూసి చుక్క కెవ్వుమంది.

"అదేందే అలా అయిపోనాదీ'' అంటు ఆ చుక్కతో అక్కడున్న ఆడవాళ్ళు భయపడ్డారు. వారితోపాటు టికెట్టు కలక్టరు కూడా కంగారుపడ్డాడు. అక్కడివాళ్ళ పిల్లను చుట్టుముట్టారు. టికెట్టు కలక్టరు వారిని అటు ఇటు జరగమని పిల్ల చెయ్యి పట్టుకు చూసాడు. చేతిలో నాడి సన్నగా కొట్టుకుంటూనే ఉంది. పిల్లను పట్టుకుని చుక్క వెక్కి వెక్కి ఏడవడం మొదలుపెట్టింది.

"ఉండవమ్మా! ఏడుపు ఆపు.'' అంటు అతను



పిల్లముఖం మీద నీళ్ళు జల్లాడు. మెల్లిగా చంటి పిల్ల కాళ్ళుచేతులు కదిలాయి.

"అలా ఏడుస్తూ కూర్చుంటే పిల్ల బతుకు తుందా? ఎలాగోఅలాగ కాసిని నీళ్ళు తాగించు" అంటు కసురుకున్నాడు.

ఈసారి చుక్క తిరిగి ఆ పింగాణీ కప్పులో నీళ్ళు పోసి పిల్ల నోరుతెరచి నోట్లో పోసింది. చంటి పిల్ల నెమ్మదిగా చప్పరించడం మొదలుపెట్టింది. మెల్లిగా అరకప్పు నీళ్ళు తాగగలిగింది. పిల్ల ముఖంలో జీవకళ కదలాడింది. చుక్క మనస్సు కాస్త కుదుటపడింది.

ఏదో స్టేషన్ రాగానే టికెట్టు కలక్టరు దిగి ఓ గ్లాసుడు పాలు తెప్పించి ఇచ్చాడు. చుక్క పాల గ్లాసు అందుకుని పిల్ల నోట్లో పోయడం మొదలు పెట్టింది. ఆకలితో నకనకలాడుతున్న ఆ పిల్ల కళ్ళు మూతలు పడ్డకళ్ళలోనె గ్లాసుడు పాలు తాగేసింది. చుక్కతోపాటు అందరు ఆశ్చర్యంగా పిల్లవైపు చూసారు. ఏ ప్రాణైనా పుట్టగానే ప్రపంచం తెలియకపోయినా ఏడవడం తెలు స్తుంది. ఆకలి తెలుస్తుంది. చుక్క మనస్సు కాస్త కుదుటపడింది.

మెల్లిగా రైలు కదిలింది. టికెట్టు కలక్టరు మరో కంపార్టుమెంటు ఎక్కినట్టున్నాడు. మరీకంపార్టు మెంటులోకి రాలేదు. చుక్క మగడు ఎక్కడ నుంచో పరుగెత్తుకుంటూ వచ్చి చుక్కపక్కన చతి కిలపడ్డాడు.


"ఏందిరా? ఏడబోయినావురా?" పినతల్లి సిన్ని అడిగింది.

చుక్క మాత్రం మగని వైపు కోపంగా చూసింది. అడగవలసిన ప్రశ్నలన్నీ ఆ చూపుల్లోనే గంగడికి కనిపించాయి. అతనికి అంతా అయోమయంగా అనిపించింది.

"ఏమయిందే సిన్నీ" అంటు పినతల్లిని అడి గాడు.

జరిగినదంతా వివరించింది ఆమె.

"అయ్యో! అంతపని జరిగినాదా? నేనేమిసేసేది. మందిని నెట్టుకుంటూ రైలు ఎక్కలేకపోయినా. రైలు కదిలినాది. లగెత్తి సివురుడబ్బాలో ఎక్కేసినా. రైలు ఆగిందో లేదో ఈడకొచ్చినా?" అంటు చుక్కవైపు చూసాడు. ఆ చూపుల్లో జాలివుంది. చుక్కకు అతన్ని చూడగానే జాలేసింది.





# అనుకోని అదృష్టం

సినిమా రంగం ఊహించని అద్భుతాలకి, అనుకోని అదృష్టాలకి నిలయం. వరుసగా చాలా సినిమాల్లో నటించాక గానీ కొంతమందికి అదృష్టం తలుపుతట్టదు. మరికొంతమందికి తొలి చిత్రమే అదృష్టాన్ని తెచ్చిపెడుతుంది. కొత్త హీరోయిన్లు చాలామంది తాము నటించిన తొలి చిత్రంతోనే మంచి పేరు తెచ్చుకుని ఎడాపెడా ఛాన్సులు కొట్టేస్తూ అగ్రహీరోలు, బడా నిర్మాతల దృష్టిని ఆకర్షిస్తున్నారు. రవితేజతో నటించిన 'ఇడియట్' తర్వాత రక్షిత ఆనందంతో ఉబ్బితబ్బిబవుతోంది. 'ఇడియట్' తర్వాత ఆమెకి ఇటు తెలుగు సినీ నిర్మాతలనుంచే కాదు తమిళ, కన్నడ నిర్మాతల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నాయి. తమ కొత్త చిత్రం కోసం కాల్షీట్లు ఇవ్వమని వాళ్ళు అడుగుతున్నారామెని. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియడంలేదంటోంది. విజయం తెచ్చిన ఆనందం ఆమెని ఉక్కిరిబిక్కిరి చేస్తూ బిజీ హీరోయిన్‌గా మార్చేసింది.

– రాజు

చుక్క కళ్ళలో నీళ్ళు తిరిగాయి. చంటిపిల్ల మీద పడకుండా కళ్ళు ఒత్తుకుంది. పిల్లను గుండెలకు హత్తుకుని నుదుటిమీద ముద్దుపెట్టుకుంది.

"ఈ బిడ్డ నా బిడ్డే?" చుక్క వెక్కి వెక్కి ఏడ్చింది.

"నువ్వేడిత్తే నేసూడలేనే సుక్కా! ఏడవబోకే! నువ్వేడిత్తే నాకూ ఏడుపొత్తదే!" అంటూ గంగడు చుక్క కన్నీళ్ళు తన పైగుడ్డతో వత్తాడు.

చుక్కకు ఏదో గుర్తొచ్చినట్లు కంగారుగా గోనె మూట విప్పింది. అందులో నుంచి పిల్లకు ఓ గౌను తీసింది.


"దిక్కుమాలినోళ్ళు మళ్ళీ ఎవరొత్తరో?" అంటు పిల్లకు తొడిగిన తెల్లగౌను తీసి పసుపు, ఎరుపురంగులలో గవ్వలు కుట్టిన ఆ గౌను తొడిగింది. అదే రంగులున్న కుచ్చుటోపీ పెట్టింది. కాళ్ళకున్న వెండి పట్టీలువిప్పి, ఆ తెల్లనిగౌనుతో పాటు ఆ సంచిలోకితోసి తిరిగి మూటకట్టింది.

"ఏందే యిదంతా? ఎవరొత్తరే?" అదంతా అర్థంగాని గంగడు అడిగాడు.

"ఆ టికెట్టాయన అన్నీ అడిగిండు కదా! మళ్లీ ఇంకొకాయననొత్తే తిరిగి అడుతుండుగదా!" చుక్క వివరణ విన్నాకా "నిజమే మల్లా?" అన్నాడు గంగడు.

చుక్క పిల్లను మరోసారి చూసుకుంది. ఆమె మనస్సు గతం వెంట కదిలింది.

చుక్క, గంగడు మహబూబ్‌నగర్‌లో ఉండగానె పెళ్ళయింది. లంబాడీ తండాలో అందరితోపాటు ఇళ్ళు కట్టేపని చేసుకునేవారు. కట్టే యిళ్ళకు కాస్త దూరంలోనె వాళ్ళ గుడిసెలుండేవి. గుడిసె అంటే అదో చిన్న తడికెలగూడు. తడికెమీద వాన కురిస్తే లోపలికి నీరు దిగకుండా ఓ ప్లాస్టిక్ కవరు. వంగుని లోపలకి వెళ్ళి కూచోవాలితప్ప నుంచునే ఎత్తుండదు. అదే పడకగది. అదే హాలు. అన్నీ అదే. పిల్లలు పుట్టేదీ, పెరిగేదీ అందులోనే. బయట కలో గంజీ కాచుకుని జీవితాలు వెళ్ళబుచ్చుతారు. కానీ కొందరి లంబాడీలకు పక్కాయిళ్ళు, భూములు కూడా ఉన్నాయి. ఈ తండాలో ఎవరికీ అంతటి సంపద లేదు. అక్కడ పనైపోతే కాంట్రాక్టరు వెంబడి పొట్టచేతపట్టి బయలుదేరవలసిందే. అదే వారి జీవన గమ్యం.




ఆ వరుసలోనే వారు కాంట్రాక్టరు వెంట సికింద్రాబాదు చేరుకున్నారు. అంతస్తుల భవనాలు కట్టాలి. పని చాలాకాలం నడుస్తుందని అందరు మురిసిపోయారు. అక్కడికి దగ్గరలోనే ఆ స్థలానికి ఎదురుగా అందరు గుడిసెలు వేసుకున్నారు. ఒక్కపూట పని చెయ్య పోతే తిండి గడవని బతుకులవి. అయినా తలు, మమకారాలు వారిని వెంటాడుత ఉంటాయి. కోరికలు బుసలు కొడుత ఉంటాయి. వాటిని గుండెల్లోనే కూరేసుకుని బత తారు.

పెళ్ళై నాలుగు వసంతాలు గడిచిపోయా చుక్క ఏ చంటిపిల్ల కంటపడినా ఎత్తుకుని ము చేస్తోంది. తన వడిలోకి అటువంటి చం ఎప్పుడు వస్తుందా అని మురిసిపోతోంది. కా గడుస్తోంది. ఆమెకు కడుపులో తిప్పడం, వికా ప్రారంభమయ్యాయి. పుల్లని రుచికోసం నాలుక తంటాలుపడుతోంది. మామిడిపిందె కనబడితే పరుగులు పెడుతోంది. చుక్కలోని కొత్త నలత ఆమె పిన్నత్త ఇట్టే గ్రహించింది.

"రాయే సుక్కా! ఆసుపటాలికి పోదారి" అం ఆమె చుక్కను వెంటపెట్టుకుని దవాఖానాకి బయ లుదేరింది.

మొన్నటివరకు వారికి ఆసుపత్రికి వెళ్ళి లేడీ డా రుకి చూపించుకోవాలని, పురుడు అక్కడే పోసు కోవచ్చని తెలియదు. ఇప్పుడు వారికి కూడా కొన్ని విషయాలు తెలుస్తున్నాయి. ఆ అవకాశా లను ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ఆసుపత్రి మెట్లమీద మిట్టమధ్యాహ్నం వరకు అలా పడిగాపులు పడి కూర్చున్నారు. పొద్దు ఒపక్కకు వాలుతుంటే లేడీ డాక్టరున్న గదిలోకి అత్తాకోడలు వెళ్ళగలిగారు. ఆవిడ చుక్కను పరీక్ష చేసి మూడవ మాసమని చెప్పింది. చుక్క మనస్సు సంతోషంతో రెపరెప లాడింది. ఆ లేడీడాక్టరు బలా నికి కొన్ని మందులిచ్చి, గర్భిణీ స్త్రీలు తీసుకోవల సిన జాగ్రత్తలు చెప్పి పైగా అలా చేస్తే పండంటి బిడ్డ పుడతాడని మరీ తెలియజేసింది. చుక్క మన సులో ఏవో కొత్త కోరికలు అడ్డదిడ్డంగా అల్లుకు న్నాయి. శరీరంలో ఏవేవో కొత్త పులకింతలతో అత్త వెంట ఇల్లు చేరుకుంది. ఆ రాత్రి సిగ్గుదొంతరలలో మగనికి ఆ విషయం చెప్పి అతని వడిలో వాలిపో యింది.

నెలలు నిండేవరకు చుక్క గంప నెత్తినపెట్టి కూలి పని చేస్తూనే ఉంది. ఆరోజు సాయంకాలం చుక్కకి నొప్పులు ప్రారంభమయ్యాయి. గంగడు పిన్నత్త కలిసి ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. వెళ్ళిన రెండుగంటల్లోనే నొప్పులు ఎక్కువై చుక్క లాంటి ఆడపిల్ల పుట్టింది. చుక్కది చామనచాయ రంగే అయినా పల్చటి బుగ్గలలో, నూపువ్వులాంటి ముక్కుతో చారడేసి కళ్ళతో, నొక్కుల జుట్టుతో కలకలలాడుతూ ఉంటుంది. చంటిపిల్ల కూడా అదే రూపురేఖలతో చూడముచ్చటగా ఉంది.

పడకలు ఖాళీలేక చుక్కని వరండాలో నేలమీద

వరుపువేసి పడుకోపెట్టారు. చుక్కేకాదు ఆ వరండాలో చుక్కలాంటి బాలింతలు ఎందరో పడుకుని ఉన్నారు. వారికి అంత కాంతి ఎందుకని కాబోలు అక్కడి లైట్లు కూడా తక్కువ కాంతినే అందిస్తున్నాయి. ఆ కీనీడలోని గంగడు పసిబిడ్డను చూసి మురిసిపోయాడు. ఆసుపత్రిలో రాత్రివేళ, మగవారిని ఉండనివ్వరు. గంగడు, భార్యాబిడ్డలను వదలలేక కొంపకి తిరిగి వెళ్ళిపోయాడు. ఆ బాలింత పక్కనే పిన్నత్త నడుం వాల్చింది. పగలల్లా కష్టించి పనిచేసిన వారందరికి మత్తునిద్ర ఆవరించింది. రాత్రి కళ్ళు తెరచిన కీచురాళ్ళు ఒకటే రొదచేస్తున్నాయి.

అర్ధరాత్రి దాటింది. అందరు గాఢ నిద్రలో ఉన్నారు. అంత నిద్రలోను చుక్క కొత్త మమకారం కడుపులోంచి గుండెలు కుదుపుతుంటే చంటిగుడ్డును గుండెలకు హత్తుకుని మరీ పడుకుంది. ఎవరోవచ్చి చంటిగుడ్డును చుట్టిన చేతులు పక్కకు తొలగించి బిడ్డను అందుకుని పరుగెత్తుకుపోతున్నారు. ఎవరో తట్టిలేపినట్టుగా చుక్క ఉలిక్కిపడి లేచింది. నిజంగానే పక్కలో చంటిబిడ్డలేదు.

"నా బిడ్డో" అంటూ కెవ్వున అరిచింది. మొదట పిన్నత్త, ఆపై వరండాలో పడుకున్న అందరు లేచారు. చుక్క పక్కన చంటిబిడ్డ లేదు. ఆ విషయం అందరిని కలచివేసింది. అందరు ఎవరికి తోచినవిధంగా అటు ఇటు పరుగులెట్టారు. కాపలా వ్యక్తి టార్చిలైటు చేతపట్టిమరీ వెతకడం మొదలుపెట్టాడు. వేసిన గేటు వేసినట్టే ఉంది. దూరంగా ఒక ఆడమనిషి చేతిలో చంటిపిల్లతో పరుగెత్తడం అందరు చూసారు. ఆమెను మాత్రం పట్టుకోలేకపోయారు. చుక్క 'నాబిడ్డో, నా బిడ్డో' అంటు గుండెలు బాదుకుని ఏడుస్తోంది. అంతలో పోలీసులు, ఆసుపత్రి అధికారులు అక్కడకు వచ్చారు. పోలీసులు చుక్కతోపాటు అందరిని వివరాలు అడిగారు.

"నీ ముఖానికి ఇంత చక్కటి బిడ్డ ఎందుకే? తిండి పెట్టగలవా? గుడ్డ యివ్వగలవా?" అన్న ఆయా మాటలు చుక్క చెవుల్లో గింగురుమన్నాయి. చుక్క ఆ విషయం పోలీసులకి చెప్పింది. పైగా ఆ ఆయా! నా బిడ్డనెత్తుకుపోయిందని వెక్కి వెక్కి ఏడుస్తూ చెప్పింది.

డ్యూటీలో ఉండవలసిన ఆయా ఎక్కడ వెతికినా కనబడలేదు. అక్కడున్నవారికే కాదు, పోలీసులకీ అనుమానమొచ్చింది.

"ఆమె ఎక్కడున్నా వెతికి పట్టుకుంటాం. నీ బిడ్డను నీకు అప్పచెప్పే పూచీ మాది" అంటు అక్కడకు వచ్చిన అధికారులు, పోలీసులు చుక్కకు ధైర్యం చెప్పి అక్కడ నుంచి వెళ్ళిపోయారు.

మరునాడె పుట్టెడు దుఃఖంతో చుక్క ఆసుపత్రి నుంచి గూటికి చేరుకుంది. మధ్య మధ్యలో వీలుచిక్కినప్పుడల్లా ఆసుపత్రికి, పోలీసుస్టేషన్‌కి చుక్క మగనితోపాటు ప్రదక్షిణాలు చేస్తూనే ఉంది. పిల్లజాడ మాత్రం దొరకలేదు. కాలచక్రం తిరుగుతూనే ఉంది. సంవత్సరం ఇట్టే తిరిగి వచ్చింది. సికింద్రాబాదులో ఇళ్ళు కట్టడం పూర్తయింది. హైదరాబాదు ముసారాంబాగ్‌లో పనుందని కాంట్రాక్టరు చెప్పడంతో లంబాడీ కుటుంబాలన్నీ అక్కడకు చేరుకున్నాయి. చుక్క, గంగడుల మనసంతా సికింద్రాబాదు మీదే ఉన్నా వారు అందరితోపాటు ఆ ప్రాంతం వదలక తప్పలేదు.

"ఓ సిన్నత్తా! లస్కర్‌కాడికి పోయి సూసివత్తమే! బిడ్డ ఏడైన కంటపడతదే?" అంది ఓరోజు చుక్క బాధగా.


"ఏందే! ఎర్రిదానా? ఏడాది పిల్లను ఏడ గుర్తుపడతవే? బిడ్డ నెత్తుకుపోయినోళ్ళు ఆడనే ఎందుకుంటరే? ఏడకైనా పోయి బతుకుతారే? ఈడైన కంటపడతరే? అయినా ఇగ నీకుండాలే రాత?" అంది పిన్నత్త అనుభవంతో.

పిన్నత్త మాటల్లో నిజముందని తెలిసినా ఆమె ఆశ చావలేదు. బిడ్డకోసం అలావెతుకుతూనే ఉంది. ఒకరోజు పని ముగించుకుని గూటికి చేరాలని పోతుంటే అటే వస్తున్న ఆయా కంటపడింది. చుక్క ఆమెను ఇట్టే గుర్తుపట్టింది. పక్కనున్న మగనితో ఆ సంగతి చెప్పింది. గంగడు పక్కనున్న పిన్నమ్మతో ఆ విషయం చెప్పాడు. ముగ్గురు గుండెలు వేగంగా కొట్టుకుంటుంటే ఆమెను అనుసరించడం మొదలు పెట్టారు. ఆమె కంటపడకుండా ఆమెను ఇంటివరకు వెంబడించారు. ఆయా తలుపుతట్టగానే చూసి ఆమె తుళ్ళిపడింది. ఆమె చేతిలోని పిల్ల ఆయామీద వాలిపోయింది. ఆయా ఆ పిల్లను ముద్దుపెట్టుకుని భుజాన వేసుకుంది.

"ఓ సిన్నత్తా! నా బిడ్డనేనే? సూడవే?" చుక్క గుండెలు బాదుకుంటూ చెప్పింది.

"గొడవ సెయ్యబోకే? ఈడ మనమున్నామని సూసి నాదంటే బిడ్డ మరి మనకంట బడకుండా ఏడనో దాసేత్తదే?" ఆమె మాటలకి భయపడి చుక్క మరి నోరు మెదపలేదు. అయినా ఆమె ఏడుపు ఆగలేదు. కట్టలు తెగిన నదిలా ప్రవహిస్తూనే ఉంది.

"సీకటయినాది! పోయి మళ్లీ వద్దాం" ఆమె ఇద్దర్నీ తొందరచేసింది. ముగ్గురు తిరుగు ముఖం పట్టారు. వాళ్ళు




## లక్ష కాపీల పుస్తకం

ఏదైనా నవల ప్రచురిస్తే ఆ కాపీలు అమ్ముడుపోవడమే కష్టతరమైన ఈ రోజుల్లో థాయ్‌లాండ్ రాజు రాసిన ఓ పుస్తకం కేవలం రెండుగంటల్లో లక్ష కాపీలు అమ్ముడుపోయాయిట. అంత గొప్ప పుస్తకమా? అని మీరు డౌటు పడడం సహజం. ఇంతకీ ఆ పుస్తకంలో ఏముందని విచారిస్తే తన పెంపుడు కుక్క థామ్ ఓకా జీవిత చరిత్ర అట. ఈ పుస్తకంలో ఆ కుక్క జీవితాన్ని అభివర్ణించారు. ఆ కుక్క తన దగ్గరికి ఎలా చేరుకున్నది మొదలు ఎలా జీవిస్తోంది, ఏం చేస్తున్నదీ, ఎలా ఏడుస్తుంది, ఎంత తెలివిగా వ్యవహరిస్తుందీ లాంటి విశేషాలన్నీ ఉన్నాయిట.

దీని ఖరీదు మన రూపాయల్లో విలువ కడితే 300 రూపాయలన్నమాట. అయితే అతి తక్కువ సమయంలో రికార్డు బద్దలు కొట్టేలా అమ్ముడుపోయిన పుస్తకం మాత్రం ఇదేనట.

– శశి





## అదీ సంగతి

"హోటల్లో బిల్లు పే చేయక పోతే పప్పు రుబ్బిస్తారు. ఇక్కడేం చేస్తారు?" అడిగాడు కృష్ణ.

"ఏం చేస్తాం! మత్తిచ్చి ఒక కిడ్నీ తీసు కుంటాం" చెప్పాడు డాక్టర్.

## కవి

"మీరు కవితలు రాస్తుంటారా?"

"అవునండీ. మీరెలా కనిపెట్టారు?"

"మీ ప్రక్కింటాయన రివాల్వర్ లైసెన్స్ కోసం ప్రయత్నిస్తున్నాడులే!"

## కృతజ్ఞత

"ఏరా శీనా! ఇది విన్నావా? ఎవరో అమ్మాయి బావిలో దూకితే మన శేఖర్ రక్షించాడుట. అందుకా అమ్మాయి కృతజ్ఞ తగా వాడ్ని పెళ్లి చేసుకుందిట."

"తిక్క కుదిరింది వెధవకి. ఇంకె ప్పుడూ అనవసర విషయాల్లో తల దూర్చడు.

-డి.చంద్రావంశీ
(కర్నూలు)



ఆయా యింటిమీద ఓ కన్నేసి ఉంచారు. ఆమె ఎప్పుడు ఇల్లు చేరేది, ఎప్పుడు ఇల్లు వదిలేది అన్నీ తెలుసుకున్నారు. సమయం కోసం ఎదురు చూడ్డం మొదలుపెట్టారు.

ఆరోజుతో ముసారాంబాగ్‌లో పనికూడా పూర్త యింది. కొన్నాళ్ళు తిరిగి మహబూబ్‌నగర్‌లోనే ఉండవలసి వచ్చింది. అందరు వేసుకున్న గుడి సెలు పీకి మూటలు కట్టారు. సామానులు మరో మూటలో సద్దారు. అందరు అడ్డదారిని కాచిగూడ స్టేషన్‌కి బయలుదేరారు. చుక్కా, మగడు మాత్రం వారివెంట లేరు. ఆయా యింటివైపు కదిలారు. ఆడుకుంటున్న చంటిపిల్లను చంకనేసుకుని ఆయా ఇల్లుదాటి పరిగెత్తారు. రైలు కదిలే సమ యానికి కాచిగూడ స్టేషన్ చేరుకున్నారు. ఆ స్టేష న్‌లోని రణగొణ ధ్వనికి నిద్రపోతున్న చంటిపిల్ల కెవ్వున అరిచి ఏడుపు మొదలుపెట్టింది. ఆ ఏడు పుతోనే చుక్క రైలు ఎక్కింది.

రైలు కీచుమంటు ఆగడంతో చుక్క ఉలిక్కిపడి ప్రస్తుతంలోకి వచ్చింది. జరిగినదంతా ఒక కలలా అనిపించింది.

"ఏదైనా! నా బిడ్డనాకు దొరికింది! ఈ బిడ్డ నా బిడ్డే!" చుక్క చంటిపిల్లను గుండెలకు హత్తు కుంది.

"అలా కూకుండిపోయావేటి? రైలు కదులిద్ది. దిగు.. దిగు!" పిన్నత్త తొందర చేసింది. చంటిపి ల్లను చంకనెత్తుకుని, నెత్తిన మూటతో చుక్క కూడా రైలు దిగింది. అందరు గేటుదాటి ఊళ్ళోకి వెడుతున్నారు. చుక్క ఓ చెట్టు మొదట్లో కూర్చుం డిపోయింది. గంగడికి చుక్క ప్రవర్తన అంతుపట్ట లేదు. అయినా ఏం చెయ్యడానికి తోచలేదు. తల మీదున్న బరువు మూట పక్కన పడేసి గంగడు భార్య పక్కనే చతికిలపడ్డాడు. అప్పటికే రాత్రి పది దాటింది. చుట్టూ చీకటి. అక్కడక్కడ కరంటు దీపాలు ఆకాశంలోని చుక్కల్లా మిణుకు మిణుకు మంటున్నాయి.

"ఇదిగో! ఈ బిడ్డ మనబిడ్డే! సూసినావా?" అంది చుక్క.

"నే నేడ సూత్తినే! ఆయేల సీకట్లో సూసినా? ఈ యేల ఈ సీకట్లో సూత్తున్నానే?" అంటు గంగడు పిల్లను ఒళ్ళోకి తీసుకుని తనివి తీరా ముద్దులు పెట్టుకుని భోరున ఏడ్చాడు.

"ఏడవబోక? మన బిడ్డ మనకాడికి సేరినాది. ఈ బిడ్డను మనం సాకగలమా! కడుపునిండా పాలు యివ్వలేము. కూడు పెట్టలేము. ఈ బిడ్డ తిండిలేక మనలాగె మాడిపోద్దేమో! ఏడ్చి ఏడ్చి బిడ్డ గుటుక్కుమంటే ఏటి సేసేది?" చుక్క పిల్లను పట్టుకుని వల వలా ఏడ్చింది.

అంతలో ఏదో పాసింజరు బండి ఎదురువ స్తోంది.

"అదిగో ఆ బండి ఎక్కి తిరిగి పోదారి" అంటు చుక్క పిల్లను చంకనేసుకుని రైలువైపు వేగంగా అడుగులేసింది. ఆమె వెనకే బరువు మూటతో గంగడు నడిచాడు.

ఇద్దరు జనరల్ భోగి ఎక్కారు. ఈ రైలుకు అంత జనం లేరు. నిద్రపోతున్న చంటిపిల్లను తను కూర్చున్న బెంచీమీద పక్కనే పడుకోపెట్టింది. మెళకువ లేకుండా నిద్రపోతున్న చంటిపిల్లవైపు భయంగా చూసింది. ఊపిరి పీలుస్తుందో లేదోనని ముక్కు దగ్గర వేలుపెట్టి చూసి ధైర్యంతో తాను ఊపిరి గట్టిగా పీల్చుకుంది.

ఇంకా వెలుగు బాగా రాలేదు. కాచిగూడా స్టేష న్‌లో రైలు ఆగింది. పిల్లను ఎత్తుకుని చుక్క కంగా రుగా రైలు దిగింది. ఆమెననుసరించాడు గంగడు.

"ఏడకి పోదారి?" గంగడు ఎటు వెళ్ళాలో తెలి యక అడిగాడు.

"ఇంకేడకి ఆయా ఇంటికే?" చుక్క నిబ్బరంగా సమాధానమిచ్చింది.

"అదేటి? అంత కట్టపడినాక తిరిగి ఇదేటి?"

"ఏటేటి? ఆలోసన సేయి? ఈ బిడ్డను పెంచ లేము? సదువు సెప్పించలేము. పండడానికి మెత్తటి పరుపు ఏడనుంచి తెచ్చేది? మనలా రాల్లు కొట్టి బతకాలా? ఆయా బాగా సూత్తది? సదువు సెప్పిత్తది. నీడపట్టున పెంచుతాదీ!" నడు నడు అంటు మగనిని తొందరచేసింది. బిడ్డకు తిరిగి తెల్ల గౌను తొడిగి కాళ్ళకు గజ్జెల పట్టీలు పెట్టింది. ఆఖ రిసారిగా తనివితీరా గుండెలకు హత్తుకుంది. గుండె బండరాయి చేసుకుంది. పిల్లను ఆయా యింటి ముందు పడుకోపెట్టి వెనుతిరిగింది.

కటిక నేల తగలగానె చంటిపిల్ల గుక్కపట్టి ఏడుపు మొదలుపెట్టింది. తల్లిపేగు కదిలి పిల్లను అందుకో వాలని రెండడుగులు వేసిన చుక్క ఆగిపోయింది. కర్తవ్యం కాళ్ళకు సంకెళ్ళు వేసింది. అలాగే చూస్తూ కొయ్యబొమ్మలా నిలబడిపోయింది.

ఆయా కాబోలు తలుపు తీసుకువచ్చి ఏడు స్తున్న చంటిపిల్లను అందుకుంది. చుక్కకు కన్నీటి పొరల మధ్య మరి కనబడలేదు. కన్నపేగు నులు ముతుంటే నడవలేని చుక్కను గంగడే పట్టుకుని ఆ యింటికి దూరంగా నడిపించాడు.

★

